www.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

బుధవారం 10 సెప్టెంబర్ 2025

సంగారెడ్డి సంచిక : 18 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## ఐపీఓకు సిద్ధమవుతున్న ఎల్‌జీ ఇండియా

దక్షిణ కొరియాకు చెందిన ఎలక్ట్రానిక్స్ తయారీ దిగ్గజం ఎల్‌జీ ఈ ఏడాదిలోనే అతిపెద్ద ఐపీఓకు సిద్ధమవుతోంది. ఎల్‌జీ కంపెనీ తన ఇండియా యూనిట్ అయిన ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూను ప్రారంభించనుంది. స్టాక్ మార్కెట్ల నుంచి కంపెనీ సుమారు రూ. 15,000 కోట్ల వరకు నిధులను సమీకరించేం దుకు అక్టోబర్ మొదటివారంలో సబ్‌స్క్రిప్షన్ ప్రారంభిస్తుందని బ్యాంక్ వర్గాలు తెలిపాయి. అయితే, ప్రస్తుతం ఈక్విటీ మార్కెట్లు హెచ్చుతగ్గులకు లోనవుతున్న కారణంగా స్థిరమైన పరిస్థితుల కోసం కంపెనీ ఎదురుచూస్తోంది. ఇప్పటికే సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) ఎల్‌జీ ఇండియా పబ్లిక్ ఇష్యూకు ఆమోదం తెలిపింది.

### భారత ఉపరాష్ట్రపతిగా


# సీపీ రాధాకృష్ణన్



- కూటమి అభ్యర్థిపై గెలుపు
- భారత 17వ ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణ ఎన్నిక
- ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి.. కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో విజయం
- ఎన్నికల్లో సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు వచ్చాయి

**ఢిల్లీ**

భారత 17వ ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణ ఎన్నికయ్యారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి.. కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై విజయం సాధించారు. ఎన్నికల్లో సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు వచ్చాయి. సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలు మంగళవారం జరిగాయి. ఎన్నికల్లో మొత్తం 767 మంది ఎంపీలు ఓటు వేశారు. ఇందులో లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఉన్నారు. ఎన్డీయే అభ్యర్థి అయిన సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా.. కూటమి అభ్యర్థి - మిగతా3లో



## హిమాచల్‌లో వరదలు.. రూ.1500 కోట్ల తక్షణ సాయం

- రాష్ట్రంలోని వరద ప్రభావిత, కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో పరిస్థితులను ఏరియల్ సర్వే
- మృతుల బంధువులకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున పరిహారం
- ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో రాష్ట్రం వెన్నంటే ఉంటాం
- వరద ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు అన్ని విధాలా సాయం చేస్తామని హామీ

### అందరికీ ఆదర్శంగా

# సీఎం రేవంత్ రెడ్డి



- సీఎం ఇల్లు అయితేనేం.. కూల్చేయాల్సిందే..!
- అభివృద్ధి విషయంలో తరతమ భేదాలు చూడకూడదని చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..
- ఆ మాటను ఆచరించి చూపి అందరికీ ఆదర్శంగా నిలిచారు.
- నాగర్‌కర్నూల్ జిల్లా, వంగూరు మండలంలోని సీఎం స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిలో చేపట్టిన 4 లేన్ల రోడ్డు నిర్మాణ పనుల వేళ..
- తన ఇంటి ఇంటి ప్రహరీ అడ్డు రావడంతో మరో ఆలోచన లేకుండా వెంటనే కూల్చేయాలని ఆదేశాలిచ్చి ఆదర్శంగా నిలిచారు

**హైదరాబాద్**

అభివృద్ధి విషయంలో తరతమ భేదాలు చూడకూడదని చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఆ మాటను ఆచరించి చూపి అందరికీ ఆదర్శంగా నిలిచారు. నాగర్‌కర్నూల్ జిల్లా, వంగూరు మండలంలోని సీఎం స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిలో చేపట్టిన 4 లేన్ల రోడ్డు నిర్మాణ పనుల వేళ.. తన ఇంటి ఇంటి ప్రహరీ అడ్డు రావడంతో మరో ఆలోచన లేకుండా వెంటనే కూల్చేయాలని ఆదేశాలిచ్చి ఆదర్శంగా నిలిచారు. ఈ రోడ్డు విస్తరణలో భాగంగా గ్రామంలోని మొత్తం 43 ఇళ్లను పాక్షికంగా కూల్చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే సీఎం ఆదేశాలతో.. కొండారెడ్డిపల్లిలో రెండు రోజుల క్రితం - మిగతా3లో



## డీఎంకేకు నిద్రలేకుండా చేస్తున్న విజయ్!

- తమిళ రాజకీయాల్లో సరికొత్త సంచలనం దిశగా సినీ హీరో విజయ్ అడుగులేస్తున్నారు
- మీట్ ది పీపుల్ పేరిట ఈ శనివారం నుంచి రాష్ట్ర పర్యటనలు
- తన పర్యటనల రీత్యా అవసరమైన భద్రత కల్పించాలంటూ విజ్ఞప్తి
- తన రాజకీయ పార్టీ తమిళగ వెట్రి కళగంకు బలమైన పునాది వేయడం మాత్రమే కాదు
- 2026 అసెంబ్లీ ఎన్నికల్లో విజయంతో అధికార కైవసమే లక్ష్యంగా విజయ్ అడుగులేయబోతున్నారు

### ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు ఆర్థిక సాయం

# అందించండి

- కేంద్రమంత్రిని కోరిన సీఎం రేవంత్‌రెడ్డి
- రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల సంభవించిన నష్టంపై ఆర్థికమంత్రికి నివేదిక అందజేత
- రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఆర్థిక సాయం అందించాలి
- సీఎం వెంట ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, కె.రఘువీర్‌రెడ్డి, బలరాం నాయక్ తదితరులు ఉన్నారు.



**ఢిల్లీ**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దేశ రాజధాని ఢిల్లీలో మంగళవారం) పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశం అయ్యారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు వరదల వల్ల సంభవించిన నష్టానికి సంబంధించి ప్రాథమిక అంచనాలను ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కి ఇచ్చింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. తెలంగాణలో చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు ప్రత్యేక నిధులతో పాటు, రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని కోరారు సీఎం రేవంత్ రెడ్డి. ఎంపీలు చామల కిరణ్ కుమార్‌రెడ్డి, మల్లు రవి, బలరాం నాయక్, సురేష్ షెట్కార్ పాల్గొన్నారు.




## పాక్ వంకర బుద్ధి.. ప్రధాని, ఆర్మీ చీఫ్ మధ్య వైరం అంటూ ఫేక్ ప్రచారం

- సామాజిక మాధ్యమాల వేదికగా భారత్‌పై విషం
- భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొన్ని అనుకూల ఎక్స్ హ్యాండిల్ల నుంచి ఒకేతరహా ప్రచారం



## ఆశ లేకపోతే.. జీవితమే లేదు

- సీఎం పోస్టుపై డీకే ఆసక్తికర వ్యాఖ్యలు
- సీఎం మార్పు నిర్ణయం పూర్తిగా కాంగ్రెస్ హైకమాండ్‌దే
- హైకమాండ్ నిర్ణయం, ఆదేశాల ప్రకారం ముందుకెళ్తాం

# పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలు ఏ లింగమో?



- పాలమూరు ఎత్తిపోతలను పడావుబెట్టి..
- రైతుల నోట్లో మట్టి కొడుతున్నది రేవంత్ రెడ్డినే
- బీఆర్ఎస్ నాయకుల మీద కాంగ్రెస్ సర్కార్ అక్రమ కేసులు పెడుతోంది కేటీఆర్
- బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ సర్కార్ తీవ్రమైన వేధింపులకు గురి చేస్తుంది
- మండల, గ్రామస్థాయి నాయకులను తీవ్ర మానసిక క్షోభకు గురి చేస్తున్నారు

**హైదరాబాద్**

పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతలను పడావుబెట్టి.. ఉమ్మడి పాలమూరు జిల్లాను ఎండబెడుతున్నది.. రైతుల నోట్లో మట్టి కొడుతున్నది సీఎం రేవంత్ రెడ్డినే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. జడ్చర్లలో మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి ఈ 21 నెలలో ఎక్కడ మాట్లాడిన నేను పాలమూరు బిడ్డను.. వెనుకబడ్డ ప్రాంతమైన నల్లమల నుంచి వచ్చిన బిడ్డను.. ఆకలి విలువ తెలిసిన వాన్ని.. రైతు గురించి తెలిసిన వాడిని.. రైతు కుటుంబంలో వచ్చిన వాడిని అని ప్రతి వేదికపైన చెప్పారు. - మిగతా3లో



### ఇదే రిపీట్ అయితే

# మళ్లీ పరీక్ష

- గ్రూప్-1పై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు
- గతంలో ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను రద్దు
- మెయిన్స్ పరీక్షల రీవాల్యూయేషన్‌కు ఆదేశం
- ఒకవేళ రీవాల్యూయేషన్ సాధ్యం కాకపోతే పరీక్షలు మళ్ళీ నిర్వహించాలని స్పష్టం
- అవకతవకలకు తావు లేకుండా వాల్యుయేషన్ చేయాలి
- ఆ తర్వాతే 563 మందిని ఎంపిక చేసి పోస్టింగులు ఇవ్వాలి.



## నేపాల్‌లో సైనిక పాలన?

- యువత హింసాత్మక ఆందోళనలకు దిగొచ్చిన కేపీ శర్మ ఓలీ తన ప్రధాని పదవికి రాజీనామా
- సైన్యం సూచన మేరకే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.
- ఈ క్రమంలో తనను సురక్షితంగా దేశం దాటించాలనే షరతు మీద ఆయన సైన్యం చెప్పింది చేసినట్లు అక్కడి మీడియా కథనాలు

# ఏఐటియుసి యూనియన్‌నీ బద్నాం చెయ్యడానికే మారుపేర్లు, విజిలెన్స్ బాధితులను ఉసిగొల్పారు

**సమస్య పరిష్కారం ప్రభుత్వం చేతిలో ఉంటే ఏఐటియుసి ఆఫీస్ ముందు ఆందోళన చేయడం సరైంది కాదు**

**కొన్ని కార్మిక సంఘాలు, ఏఐటియుసి యూనియన్ వ్యతిరేకుల పై మండిపడ్డ సీతారామయ్య.**




సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :

సింగరేణి లో గుర్తింపు సంఘం ఏఐటియుసి నీ బద్నాం చెయ్యడానికే మారుపేర్లు, విజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెంట్ లను కొన్ని కార్మిక సంఘాలు, ఏఐటియుసి యూనియన్ వ్యతిరేకులు ఉసిగొల్పి గోదావరిఖని యూనియన్ ఆఫీస్ ముందు వారిచే ధర్నా చేయించి నా పై మా యూనియన్ పై నినాదాలు చేసి నిరసన వ్యక్తం చేయడం గుర్తింపు సంఘం ఏఐటియుసి అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య తీవ్రంగా ఖండించారు. మంగళవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మారుపేర్లు, విజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెంట్ లకు సింగరేణి లో ఉద్యోగాలు కల్పించే సమస్య ఈనాటిది కాదని, గత తొమ్మిది సంవత్సరాలుగా ఉందని, వీరికి ఉద్యోగాలు ఇవ్వాలని ఏఐటియుసి గత ప్రభుత్వ హయాంలో టిబిజికేఎస్ గుర్తింపు లో ఉన్నప్పుడు డిమాండ్ చేయడం జరిగిందని, అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ కూడా బహిరంగ సభలో మారుపేర్లు, విజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెంట్ లకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చినా అది నెరవేరలేదని, ఏఐటియుసి గుర్తింపు సంఘంగా గెలిచిన తరువాత 2024 నవంబర్ 28 జరిగిన స్ట్రక్చర్ సమావేశం లో ఇట్టి సమస్యను పరిష్కరించాలని యాజమాన్యాన్ని అడగడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. యాజమాన్యం వారికి ఎట్లా ఉద్యోగాలు ఇస్తామని, ఒప్పుకునేది లేదని అంటే ఏఐటియుసి యాజమాన్యం వైఖరిని తప్పుపడుతూ వారికి న్యాయంగా ఉద్యోగాలు ఇవ్వాలని గట్టిగా పట్టుబడితే యాజమాన్యం ఇది లీగల్ సమస్య పరిష్కారం కోసం దీనిని రాష్ట్ర ప్రభుత్వం లోని అడ్వకేట్ జనరల్ కు పంపిస్తామని చెప్పి, పంపించి ఆరునెలలు గడిచిందని, ఇట్టి సమస్య యాజమాన్యం పరిది లో లేదని రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉందని, ఏఐటియుసి యూనియన్ ఎన్నో సార్లు సింగరేణి సమస్యల పై రాష్ట్ర ప్రభుత్వం తో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తున్నప్పటికీ, ముఖ్యమంత్రి బిజీ షెడ్యూల్ వల్ల అపాయింట్మెంట్ దొరకక ఆలస్యం జరుగుతుందని ఇందులో ఏఐటియుసి నిర్లక్ష్యం ఏం లేదని ఆయన అన్నారు. గుర్తింపు సంఘం గా ఏఐటియుసి యాజమాన్యం పై ఒత్తిడి చేయడం జరుగుతుందని, లీగల్ డిపార్ట్మెంట్ పరిధిలో ఉన్నందున ఆలస్యం జరుగుతుందని, ఇది రాష్ట్ర ముఖ్యమంత్రి అడ్వకేట్ జనరల్ తో మాట్లాడితే ఇట్టి సమస్య పరిష్కారం అవుతుందని ఆయన పేర్కొన్నారు. గుర్తింపు సంఘం గా సింగరేణి లో కొత్త గనులు రావడం కోసం, లాభాల్లో వాటా ప్రకటించడం కోసం, మారుపేర్లు, విజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెంట్ లకు ఉద్యోగ నియామకాల కోసం తదితర సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం తో సంప్రదింపులు జరిపేందుకు ప్రయత్నం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వీరి సమస్యను అడ్డం పెట్టుకొని కొన్ని కార్మిక సంఘాలు, ఏఐటియుసి యూనియన్ వ్యతిరేకులు ఏఐటియుసి ని బద్నాం చెయ్యడానికే వారితో మా ఆఫీస్ ముందు ధర్నాలు చెయడం దుర్మార్గమైన చర్య అని, తీవ్రంగా ఖండిస్తున్నా మని, దమ్ముంటే రాష్ట్ర ప్రభుత్వం పై ఆందోళనలు చేయండి మా యూనియన్ పై బాధితులను ఉసిగొల్పడం కాదని ఆయన మండిపడ్డారు. ఏఐటియుసి ఆఫీస్ ముందు ఆందోళన చేస్తున్న మారుపేర్లు, విజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెంట్ లతో సీతారామయ్య వారితో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పడం జరిగింది. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు, రాష్ట్ర సమితి నాయకులు గోసిక మోహన్, గౌతం గోవర్ధన్, ఏఐటియుసి నాయకులు అక్బర్ అలీ, బి.సుదర్శన్, దాసరి శ్రీనివాస్, బలుసు రవి, అజీం పాషా, బుర్ర భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# బొమ్మకూర్ పాఠశాలలో కాళోజీ జయంతి వేడుకలు

సామాన్యుడి అస్త్రం జనగామ :

నర్మెట్ట మండలంలోని బొమ్మకూర్ ప్రాథమిక పాఠశాలలో కాళోజీ నారాయణరావు జయంతి ఘనంగా జరిగింది. సభకు పాఠశాల హెచ్ఎం మెరుగు రామరాజు అధ్యక్షత వహించినారు. ఈ కార్యక్రమానికి విద్యాశాఖ అధికారి యం. ఐలయ్య కాంప్లెక్స్ హెచ్ఎం కీర్తి రమేష్ గ్రామపంచాయతీ కార్యదర్శి సుజాత అంగన్వాడీ టీచర్ నాగమణి గ్రామ పెద్ద సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ల అతిథులు మాట్లాడుతూ కాళోజీ రచనలు ప్రజలకు దిక్సూచి విద్యార్థులు ఆయన చూపిన మానవతా మార్గంలో నడవాలి అని విద్యాశాఖ అధికారి అన్నారు కాళోజీ పద్యం ప్రతి ఒక్కరికి పాఠమే ఆయన ఆలోచనలు సమానత్వం నేర్పిస్తాయి అని కాంప్లెక్స్ హెచ్ఎం అన్నారు విద్యార్థులే భవిష్యత్తు. వారు కాళోజీ ఆలోచనలతో పెరిగితే సమాజం వెలుగొందుతుంది" అని పాఠశాల హెచ్ఎం అన్నారు ఈ సందర్భంగా విద్యార్థులకు అరటిపండ్లు ను ఉపాధ్యాయుడు శ్రీ రాజ్



కిరణ్ అందించారు. తరువాత అతిథులు, విద్యార్థులు కలిసి కాళోజీ జీవిత విశేషాల ఫోటో గ్యాలరీని సందర్శించారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మెరుగు రామరాజు ప్రధానోపాధ్యాయులు ఎంపీపీఎస్ బొమ్మకూర్

# స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలి

సామాన్యుడి అస్త్రం జనగామ :

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జనగామ జిల్లా ఆధ్వర్యంలో పెండింగ్ లో 8500వేల కోట్లు ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ విడుదల చేయాలని ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జనగామ జిల్లా కన్వీనర్ గుంటుపల్లి కార్తీక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు రావలసినటువంటి స్కాలర్షిప్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారు పేద మధ్యతరగతి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ బకాయిలు విడుదల చేయకపోవడంతో వారు చదువులకు దూరమవుతున్నారు పైతరగతిలకు వెళ్లాలంటే వారికి ఎంతో వారి యొక్క సర్టిఫికెట్ కళాశాల యజమాన్యాలు ఇవ్వకపోవడంతో ఆందోళన గురవుతున్నారు విద్యార్థులు ఇబ్బందులు పడతా ఉంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం విద్యార్థులను పట్టించుకోకుండా విద్యార్థి వ్యతిరేక విధానాలతో ముందుకు పోతుంది ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒకటే



హెచ్చరిస్తున్నాం వెంటనే విద్య రంగ సమస్యలను పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ఏబీవీపీ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు తెలియజేస్తుంది హెచ్చరిస్తున్నాం ఈ యొక్క కార్యక్రమంలో నగర కార్యదర్శి సాయి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేందర్, వంశీ, సాయి చరణ్, రాహుల్ దుర్గ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## భారీగా గంజాయి పట్టివేత

**62 కేజీలు పట్టుకున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు ఎస్ఐ**

సామాన్యుడు అస్త్రం వైరా :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం జూలూరుపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని మాచిన్నపేట గ్రామపంచాయతీలో గంజాయి పట్టివేత మీడియం మీడియాతో జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఎస్సై బాదోవత్ రవి చాకచక్యంగా వ్యవహరించి గంజాయిని పట్టుకున్న జూలూరుపాడు పోలీస్ శాఖ పక్క సమాచారం మేరకు మాచినేని పేట గ్రామంలో ముందుగా మాటు వేసి




బొలెరో వాహనంలో ఒరిస్సా రాష్ట్రం బరంపూర్ గ్రామం నుంచి హైదరాబాద్ కు తరలిస్తున్న నిషేధిత గంజాయిని పట్టుకున్న పోలీసులు ఒరిస్సా రాష్ట్రం బరపుర నుండి గ్రామం నుండి భద్రాచలం పాల్వంచ కొత్తగూడం జూలూరుపాడు మీదుగా జూలూరుపాడు ఇన్స్పెక్టర్ బాదావత్ రవి మాచిన్నపేట గ్రామంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో పక్కా సమాచారం మేరకు బొలెరో వాహనంలో తరలిస్తున్న నిషేధిత62కేజీల గంజాయిని చాకచక్యంగా వ్యవహరించి పట్టుకోవడం జరిగింది ఇందులో ఏ వన్, కొండ ఉత్తేజ్ కుమార్ ఏళ్ల భాస్కరరావు మరియు నాగరాజు ముగ్గురు వ్యక్తులు ఉన్నారు

## జనగామ జిల్లాలో టాటా ఏస్ వాహనం దగ్ధం



సామాన్యుడి అస్త్రం జనగామ :

జనగామ జిల్లా బచ్చన్నపేట అలింపురం గ్రామం వివిఎస్ ఆర్ నగర్ మధ్యలో లారీ టాటా ఏసీ బొలెరో ఢీకొన్నాయి, టాటా ఏసీ లో ఉన్న ముగ్గరి కాళ్లకు బలమైన గాయాలయ్యాయి. టాటా ఏసీ బొలెరో వెహికల్ చాప పిల్లలను ప్యాకింగ్ ద్వారా తీసుకపోవటం ద్వారా అందులో ఉన్న ఆక్సిజన్ వలన లారీ,టాటా ఏసీ వాహనం ఢీకొనడంతో మంటలు చెలరేగి వాహనం దగ్ధమైనట్లుగా సమాచారం. సమాచారం అందుకున్న బచ్చన్నపేట ఎస్సై హమీద్ తన పోలీస్ సిబ్బందితో కలిసి ముగ్గురిని చికిత్స నిమిత్తము జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. జనగామ నుండి ఫైరింజన్ వచ్చి మంటలను అర్పడం జరిగింది. ఇంక మిగతా సమాచారం తెలియాల్సి ఉంది

## ప్రజాకవి కాళోజీ జయంతి కవి సమ్మేళనం రాజేంద్రప్రసాద్ కు సన్మానం



సామాన్యుడి అస్త్రం జనగామ :

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సాహిత్య అకాడమీ సంయుక్తంగా హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి సభలో జనగామకు చెందిన మసురం రాజేంద్రప్రసాద్ కవితా గానం చేసి డాక్టర్ ఎన్ బాలా చారి కార్యదర్శి తెలంగాణ సాహిత్య అకాడమీ డాక్టర్ నందిని సిద్ధారెడ్డి పూర్వ అధ్యక్షులు తెలంగాణ సాహిత్య అకాడమీ ప్రముఖ కవి రామకృష్ణ చంద్రమౌళి చేతుల మీదుగా ఘనంగా సన్మానం పొందారు.

## ఇల్లంతకుంట సీతారామచంద్రస్వామి ఆలయంలో ఈవో రాజన్నకు ఘన సన్మానం



సామాన్యుడి అస్త్రం ఇల్లంతకుంట :

ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో సేవలందించిన గోపగోని రాజన్నను ఆలయ కమిటీ ఘనంగా సత్కరించింది. రాజన్న 19 సంవత్సరాలు ఇల్లంతకుంట దేవస్థానంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తించి, అనంతరం కరీంనగర్ వెంకటేశ్వరస్వామి ఆలయంలో విధులు నిర్వహించారు. ఇటీవల సిరిసిల్ల పోచమ్మ గుడిలో ఈవోగా పదోన్నతి పొందారు. ప్రమోషన్ అనంతరం తొలిసారి స్వగ్రామ దేవాలయానికి వచ్చిన రాజన్నను ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు పూలమాలలతో ఆహ్వానించి, శాలువా కప్పి, మెమెంటో అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి సుధాకర్, ధర్మకర్తలు కిషన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, మల్లేష్, ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెస్క్యూ జియం శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన రెస్క్యూ ప్రతినిధులు

సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :




సింగరేణి సంస్థలో పనిచేస్తూ అత్యవసరం సమయంలో సంస్థ యొక్క ప్రాణ నష్టం, ఆస్తి నష్టం కలగకుండ కాపాడే సైనికులు రెస్క్యూ ఉద్యోగులు అని అలాంటి వారిని సింగరేణి యాక్టివ్ రెస్క్యూ ట్రెడ్ పర్సన్ గా తన సర్వీస్ కాలానికి గాను ఉద్యోగ విరమణ పొందే ముందు జోనల్ రెస్క్యూ కాంపిటేషన్ జరిగే సమయంలో వీరిని ప్రత్యేకంగా గుర్తించి సన్మానించి షీల్డ్ ను అందజేయాలని తెలియపరుస్తూ ఈరోజు రెస్క్యూ స్టేషన్ లో రెస్క్యూ జిఎం శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా ఈ యొక్క కార్యక్రమాన్ని చేపడతామని అది కూడా రేపు జరగబోయే జోనల్ రెస్క్యూ కాంపిటీషన్ ప్రోగ్రాం లో జరిపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో రాజేందర్ రెడ్డి రెస్క్యూ సూపర్నెంటెడ్, తిరుపతి నరసింహ మూర్తి ఇన్స్ట్రక్టర్స్ సింగరేణి ఆక్టివ్ రెస్క్యూ ట్రెండ్ పర్సన్స్ చల్లా రవీందర్ రెడ్డి, కట్ల కైలాష్, గూడెల్లి అశోక్, రాకం రాజన్న, మల్లారెడ్డి, నవాబ్, కళాధర్, సంజీవ్ తో పాటు రెస్క్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి పాఠశాలలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు



**సామాన్యుడి అస్త్రం మణుగూరు :**

ఈరోజు సింగరేణి ఉన్నత పాఠశాల పివి కాలనీలో కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా పాఠశాల హెచ్ఎం ఆర్. కళ్యాణి కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి కొబ్బరికాయకొట్టి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం ఉపాధ్యాయులందరూ కాళోజి చిత్రపటానికి పూలు సమర్పించి కాళోజి ని గుర్తు చేసుకోవడం జరిగింది, అనంతరం పాఠశాల హెచ్ఎం ఆర్ కళ్యాణి మాట్లాడుతూ కాళోజీ చిన్ననాటి నుంచే ఎంతో ధైర్య సాహసాలతో తెలంగాణ స్వాతంత్ర పోరాటంలోనూ, మరియు రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన సాయుధ పోరాటంలోనూ పాల్గొని అనేకసార్లు జైలుశిక్ష కూడా అనుభవించారని అట్లాంటి గొప్ప పోరాటయోధుడు తెలంగాణ వైతాళికుడు ప్రజాకవి అయిన కాళోజీ నారాయణరావు ని మనమంతా స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని కొనియాడారు. ఈ కార్యక్రమానికి పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఎం.వేణు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో భాగంగా సైన్సు ఉపాధ్యాయులు దయానంద్ మాట్లాడుతూ కాళోజి స్ఫూర్తిని మనమందరం కొనసాగించాలని తెలంగాణ భాష గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని విద్యార్థులంతా తెలంగాణ మండలికాన్ని ఆకలింపు చేసుకొని భాష మాధుర్యాన్ని చాటి చెప్పాలని కొనియాడారు. ఈ సందర్భంగా కాళోజీ కవితలను చదివి వినిపించి అందరిలో పూర్తిని నింపారు, అనంతరం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు కోటేష్ మాట్లాడుతూ ఆనాడు కాళోజి చూపిన తెగువ చాలా గొప్పదని వారి పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని తరువాత నాయకులు దాన్ని కొనసాగించారు కాబట్టే ఈరోజు మనం తెలంగాణలో ఆత్మగౌరవంతో జీవిస్తున్నామని తెలియజేశారు, ఎన్సిసి మాస్టర్ రాజసింహ కాళోజి త్యాగాలను మనం ఎప్పటికీ మరవకూడదని అలాగే విద్యార్థులంతా అటువంటి మహనీయుల యొక్క చరిత్రను చదివి తెలుసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు మస్తానయ్య, పి.టి సాహిద్ , సుశీల, స్రవంతి, లక్ష్మి, రజిత కళ్యాణ్ కుమార్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజి నారాయణ జయంతి వేడుకలు



**సామాన్యుడి అస్త్రం జనగామ :**

కాళోజి నారాయణ జయంతి సందర్భంగా వైష్ణవి పాఠశాల యాజమాన్యం తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం శ్రీవిద్య మేడం ,శ్రీధర్ సార్ ,మరియు ఏజీఎం పద్మాకర్ ,మరియు కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు ,మరియు ప్రధానోపాధ్యాయులు సురేంద్రనాథ్ డీన్ సంతోష్ సి ఇంచార్జ్ సాధన మేడం మాట్లాడుతూ కాళోజి శ్రమ వారి త్యాగాన్ని విద్యార్థులకు వివరిస్తూ తెలుగు భాష యొక్క గొప్పదనాన్ని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగు బోధనా ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు తెలుగు భాషా గొప్పదనాన్ని తెలియజేశారు. అందులో భాగంగా విద్యార్థులందరూ కూడా పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సామెతలు, కథలు తెలంగాణ మాండలిక భాష సంభాషణ ,కథలు, జాతీయాలను, కవితలు, పాటలు నాట్యం ,తెలంగాణ సాంస్కృతిక నృత్యము మొదలైన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. వైష్ణవి ఉన్నత పాఠశాల యాజమాన్యం విద్యార్థులలో సాంఘిక సాంస్కృతిక నైపుణ్యాలను పెంపొందించడంకోసం పాఠశాలలో అనేక రకాలైన సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ పిల్లల్లో చైతన్యాన్ని సాంప్రదాయక విలువలను పెంపొందించడానికి కృషి చేస్తున్నారు

# ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఒక మొక్కను నాటాలి






**కోర్టు నిర్మాణం కోసం స్థల పరిశీలన చేసిన " కలెక్టర్ "..!**

- **సర్వేను త్వరితగతంగా పూర్తి చేయాలి**
- **రెవెన్యూ సిబ్బందికి ఆదేశాలు**
- **జిల్లా కలెక్టర్ హైమావతి**

**దుబ్బాక**

ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. మంగళవారం రోజున దుబ్బాక పట్టణంలో నూతన కోర్టు కాంప్లెక్స్ నిర్మాణం కోసం స్థలన్ని జిల్లా జడ్జి సాయి రమాదేవి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... దుబ్బాక కోర్టు ప్రాంతం లో 10 గుంటల స్థలంలో నిర్మాణం కోసం స్థలాన్ని త్వరితగతంగా రెవెన్యూ అధికారులు పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే చేసి ఎంత స్థలం ఉందో సేకరించాలని సూచించారు. రెవెన్యూ, సర్వే అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. ఆర్ అండ్ బి శాఖ వారు, సుప్రీంకోర్టు మార్గదర్శకల ప్రకారమే కోర్టు కాంప్లెక్స్ డిజైనింగ్ రూపొందించాలని తెలిపారు. అతి త్వరలో సేకరణ పూర్తి చేసి భవన నిర్మాణం కోసం శంకుస్థాపన, నిర్మాణ ప్రారంభానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు జిల్లా అదనపు న్యాయమూర్తి జయ ప్రసాద్, ఆర్డీవో సదానందం, రెవెన్యూ, సర్వే, కోర్టు, మున్సిపల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి




**సామాన్యుడి అస్త్రం జనగామ :**

మద్దూర్ మండలం గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన ఏలూరి బాలవ్వ కుమారుడు ఏలూరి సాయి రాం ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందారు. మంగళవారం విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి అక్కడికి చేరుకొని సాయిరాం చిత్రపటానికి పూలు చల్లి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ పరామర్శించారు.

## విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం...!!



**సామాన్యుడు అస్త్రం బూర్గంపహాడ్ :**

బూర్గంపహాడ్ మండలపరిధిలోని సదురు నాగినేనిప్రోలు గ్రామ పంచాయతీ నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థినులకు ఐటీసీ వారి సహకారంతో ఏర్పాటుచేసిన "ఉచిత సైకిళ్లపంపిణీ" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులకు సైకిళ్లను అందజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు

# మున్సిపల్ ఆధ్వర్యంలో స్వచ్ఛతపై ర్యాలీ





**పట్టణ స్వచ్ఛతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**

**మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్**

**హుస్నాబాద్**

హుస్నాబాద్ పట్టణంలో 100 రోజుల కార్యక్రమ కార్యచరణలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ ఆధ్వర్యంలో పురపాలక సంఘ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా నుండి పురపాలక సంఘ కార్యాలయానికి మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది (పారిశుద్ధ్య సిబ్బంది, వాటర్ సప్లై సిబ్బంది) తో స్వచ్ఛతపై ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పారిశుద్ధ్య కార్మికులు తడి చెత్త బుట్టను, పొడి చెత్త బుట్టను పట్టుకొని ప్రజలకు అవగాహన చేస్తూ, ప్లకార్డ్, పారిశుద్ధ్య వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ ఇంటి వద్దనే చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలన్నారు. బహిరంగ మల మూత్ర విసర్జన చేయకూడదన్నారు. కూరగాయల మార్కెట్ వెళ్లేటప్పుడు బట్ట సంచిని తమ వెంట తీసుకెళ్లాలని, 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ కవర్లను వాడకూడదని తెలిపారు. పట్టణం యొక్క స్వచ్ఛతలో ప్రతి ఒక్కరూ భాగ్యస్వామమై పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి మేనేజర్ సంపత్ రావు, సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, ఇంచార్జ్ ఆర్ఐ ప్రసాద్, సెక్షన్ శంకర్, పర్యావరణ అధికారి రవికుమార్, వార్డ్ ఆఫీసర్లు, జవాన్ లు సారయ్య, ప్రభాకర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా పూర్తి కావాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్**




**సిద్దిపేట**

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా పూర్తి కావాలని ప్రత్యేకంగా పర్యవేక్షించాలని జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ ఆధ్వర్యంలో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ డీఈలు, ఏఈలతో జూమ్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హౌసింగ్ ఏఈలు, డీఈలు ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తూ లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. ఇసుక సరఫరా, నిర్మాణ సామగ్రి లభ్యత వంటి సమస్యలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేసి పరిష్కరించాలని ఆదేశించారు.

## రాష్ట్రస్థాయి ఫోటో ట్రేడ్ ఎక్స్ ప్రో పోస్టర్ ఆవిష్కరణ

**హుస్నాబాద్**

తెలంగాణ రాష్ట్ర ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 19, 20, 21%ఝు% తేదీలలో ఓం కన్వెన్షన్ హాల్ నార్సింగి హైదరాబాదులో నిర్వహించు రాష్ట్రస్థాయి ఫోటో ట్రేడ్ ఎక్స్ పో పోస్టర్ ను పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో సిఐ శ్రీనివాస్, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బొలిశెట్టి శివయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ముక్కెర రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి బైరగోని రాము, కోశాధికారి కొడముంజ రాజ్ కుమార్, సహాయ కార్యదర్శి బోయిని సంపతి, ప్రచార కార్యదర్శి పచ్చిమట్ల శ్రీకాంత్, గౌరవ సలహాదారులు యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అనుమతులుండవు.. అక్రమ నిర్మాణాలు ఆగవు..

## అక్రమాలకు అడ్డగా అయ్యప్ప సొసైటి
## మిన్నకుండి చూస్తున్న జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు
## చైన్ మెన్ నుంచి డీసీ వరకు అందరిపై ఆరోపణలు





సామాన్యుడి అస్త్రం మాదాపూర్

ఓ పక్కన జూబ్లీహిల్స్ లాంటి పాష్ ఏ రియా..మరోపక్క ఐటీ కారిడార్ .. దగ్గరలోనే పేరున్న కంపెనీలు..గత కొన్నాళ్లుగా బాగా అభివృద్ధి చెందిన ఏరియా.. అదీ సిటీకి మధ్యలో నివాస స్థలం బహిరంగ మార్కెట్ ధరలో సగంకన్నా తక్కువ ధరకే ప్లాట్ వస్తుంది అంటే ఎవరు మాత్రం కొనకుండా ఉంటారు. డబ్బున్న వాళ్లు అయితే ఏరియాకు ఓ ప్లాట్ కొంటారు. సామాన్యులు కూడా చదరపు అడుగు కేవలం రూ. 4వేల నుంచి రూ.6వేలు మాత్రమే చెల్లిస్తే సొంతమవుతుందనే ఆశతో మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో ఎగబడి మరీ ప్లాట్స్ కొంటున్నారు. అత్యంత ఖరీదైన ఈ ప్రాంతంలో తక్కువ ధరకే చక్కని ఫ్లాట్ ఇస్తామని చెబితే సొంతింటి కల నెర వేర్చుకోవాలనే ఆశతో చాలామంది అయ్యప్ప సొసైటీలో ప్లాట్స్ కొనేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. ఇదే అదునుగా భావించిన డెవలపర్లు మాత్రం జీహెచ్ఎంసీ అనుమ తులు లేకుండానే మూడు నాలుగు నెలల్లో బహుళ అం తస్తుల్లో నిర్మాణాలు పూర్తిచేసి...ఫ్లాట్లన్నీ చకచకా అమ్మేసి సొమ్ముచేసుకుంటున్నారు.

**నిబంధనలు బేఖాతరు :**

మాదాపూర్ అయ్యప్ప సొసైటీ ప్రాంతంలో రోజురోజుకో అక్కడ అక్రమ నిర్మాణాలు భారీగా వెలుస్తున్నాయి. బిల్డర్ల లంతా సిండికేటుగా మారి, కోర్టు పరిధిలోని అంశాన్ని సైతం ధిక్కరిం చడం తీవ్ర చర్చకు దారితీస్తోంది. ఏ స్థలమైనా సరే, ఎలాంటి కోర్టు కేసున్నా సరే, తామేమి లెక్క చేయమ న్నట్లుగా శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారులు, చందానగర్ సర్కిల్ 21 జీహెచ్ఎంసీ అధికారుల అండతో తెలంగాణ రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా ఏడు అంతస్థుల్లో జీహెచ్ ఎంసీకి ఎలాంటి ఫీజు చెల్లించకుండానే అనుమతి లేకుండా భారీ భవనాలను నిర్మిస్తున్నారు. ఈ తతంగం వెనుక చందానగర్ సర్కిల్ 21కి చెందిన టౌన్ ప్లానింగ్ సీపీ, ఏసీపీ, చైన్మెన్ల సహకారం ఉండటమే బిల్డర్లకు కలిసివస్తుంది. దీనిపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ తోపాటు, జీహెచ్ఎంసీ కమిషనర్ జోక్యం చేసుకుంటే, అక్రమ నిర్మాణాల బాగోతం వెనుక ఎవరి పాత్ర ఏంటనేది బయటపడే అవకాశం ఉందనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

**జీహెచ్ఎంసీ అధికారుల సహాయ సహకారాలు..!**

ఐటీ కారిడార్ లోని గురుకుల్ ట్రస్టు పరిధిలోని అయ్యప్ప, స ర్వే ఆఫ్ ఇండియా, భాగ్యనగర్ సొసైటీలు ఉన్నాయి. ఈ మూడు సొసైటీల్లో రెండొందలకు పైగానే బహుళ అం తస్తుల భవనాలను ఎలాంటి అనుమతులు లేకుండా అ క్రమంగా నిర్మించారు. మరికొన్నింటిలో పనులు కొన సాగుతున్నాయి. గతంలోనే కొన్ని నిర్మాణాలు పూర్తి అవ గా.. ఇంకొన్ని మూడు, నాలుగు నెలల క్రితం పనులు మొదలుపెట్టినవే. అధికార పార్టీకి చెందిన కొందరి దగ్గరి బంధువులు, వారి అనుచరులు అన్నీ తామై ఈ అక్రమ నిర్మాణాల తతంగాన్ని నడిపిస్తున్నారనే ఆరోపణలున్నా యి. వారికి జీహెచ్ఎంసీ అధికారులు పరోక్షంగా సహా య సహకారాలు అందిస్తున్నారన్న విమర్శలున్నాయి. ప్రభుత్వంలోని కీలక వ్యక్తులకు ఈ విషయంతో సంబంధం ఉందని, అందువల్లే అధికారులు పట్టించుకోవడం లేదనే ప్రచారం జరుగుతోంది.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

జగదేవపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోసానిపల్లి రాజు ఆధ్వర్యంలో ఆశ్రయం హ్యాండ్స్ ఆఫ్ హోప్ సంస్థ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఉచిత వైద్య శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా కొమ్ము విజయకుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం విజృంభిస్తున్న విష జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఎమ్మార్పీ ఎస్ సామాజిక అంశాల పైన నిరంతరం పోరాటం చేసే సంఘం అని ఎమ్మార్పీఎస్ ను అభినందించారు ఆశ్రయం హ్యాండ్స్ ఆఫ్ హోప్ సంస్థ 20 సంవత్సరాలుగా పేదలకు వైద్యం అందించే విషయంలో అగ్రగామిగా ఉందన్నారు ఈ సంస్థ చేపట్టిన వైద్య శిబిరాలు చాలా సక్సెస్ ఫుల్ గా ఉన్నాయి అన్నారు. రక్త పరీక్షలు, బిపి షుగర్ పరీక్షలు, ఎక్సరే, ఈసీజీ, కంటి పరీక్షలు చేసి ఉచితంగా కండ్ల అద్దాలు మరియు మందు ఇవ్వడం పేదలకు ఎంతో మేలు చేశాయి అన్నారు.

ఆశ్రయం హ్యాండ్ అఫ్ హోప్ కో ఆర్డినేటర్ జయరాజు మాట్లాడుతూ ఈరోజు తిమ్మాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం లో జనరల్ పేషెంట్స్ - 386 కంటి పేషెంట్స్ - 216కంటి అద్దలు - 65 డెంటల్ - 42 పరీక్షలు చేసి ఉచితంగా మందులు కళ్లద్దాలు ఇవ్వడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో మా సంస్థ




నుండి %జీ%. జయరాజు– కో ఆర్డినేటర్ డా.. జితేంద్ర రెడ్డి జనరల్ ఫిజిషియన్ భరత్ – జనరల్ ఫిజిషియన్ డా.. రాగ చందన – జనరల్ ఫిజిషియన్ డా. లిఖిత – డెంటల్ డాక్టర్ . నవీన్ – కంటి ప్రరీక్ష . కుసుమ ల్యాబ్ స్వామి – ఫార్మసీ శామ్యూల్,సామ్ కంచి రవి,శివ తిమ్మాపూర్ గ్రామం సర్పంచ్ శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ అనంతసాగర్ గ్రామ అధ్యక్షుడు దండు రవీందర్ తిమ్మాపూర్ గ్రామస్తులు కొంతం లక్ష్మయ్య అక్కరాజు రాజయ్య, మెండె కనకయ్య, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక విద్య పటిష్టమైతేనే విద్యార్థుల భవిష్యత్తు


సిద్ధిపేట

ప్రాథమిక విద్య పటిష్టమైతే విద్యార్థుల భవిష్యత్తు బలపడుతుందని జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లా స్థాయి టి.ఎల్.ఎం మేళా నిర్వహించారు. జిల్లా విద్యాధికారి శ్రీనివాస రెడ్డి గారు మేళాను ప్రారంభించారు. ఈ సందర్బంగా జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ మాట్లాడుతూ టి.ఎల్.ఎంలను కేవలం మేళాల కోసమే కాకుండా బోధనలో మరింతగా ఉపయోగించాలన్నారు. సిద్దిపేట జిల్లా విద్యాశాఖ రాష్ట్రంలో అన్ని అంశాల్లో ముందంజలో ఉందని జిల్లా విద్యాధికారి శ్రీనివాస రెడ్డి అన్నారు. ప్రతి విషయంనుండి రెండు ప్రదర్శనలు రాష్ట్ర స్థాయి టి.ఎల్.ఎం మేళాకు ఎంపికయ్యాయి. ఈ కార్యక్రమములో అకడమిక్ మానిటరింగ్ అధికారి ముంద్రాతి రమేశ్ , ప్లానింగ్ కోఆర్డినేటర్ రామస్వామి లు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో టౌన్ ప్లానింగ్ అధికారిని "మణి"హారిక

- రూ.4లక్షలు తీసుకుంటూ పట్టుబడ్డ టీపీవో
- పట్టుబడ్డాక బోరున విలపించిన మణిహారిక
- ఓ ప్లాట్ ఎల్ఆర్ఎస్ క్లియరెన్స్ కోసం లంచం డిమాండ్





సామాన్యుడి అస్త్రం నార్సింగి

తెలంగాణలో అవినీతి అధికారులపై అవినీతి నిరోధక శాఖ విరుచుకుపడుతోంది. దాదాపు ఆర్నెళ్ల నుంచి రోజుకో అధికారి ఏసీబీకి పట్టుబడుతూనే ఉన్నారు.

వ్యాప్తంగా ఏసీబీ పంజా విసురుతున్నా లంచగొ అధికారి ఏసీబీకి పట్టుబడుతూనే ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏసీబీ పంజా విసురుతున్నా లంచగొండి అధికారుల్లో ఏమాత్రం మార్పు రావడం లేదు. ఇవాళ హైదరాబాద్ శివారు నార్సింగి మున్సిపాలిటీలో ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఓ వ్యక్తి నుంచి రూ.4లక్షలు లంచం తీసుకుంటూ టౌన్ప్లానింగ్ అధికారిణి మణిహారిక రెడ్ హ్యాండెడ్గా పట్టుబడ్డారు. ఓ ప్లాట్ క్లియరెన్స్ కోసం మణిహారిక రూ.10లక్షలు డిమాండ్ చేసింది. ఈరోజు రూ.4లక్షలు తీసుకుంటుండగా, విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించి ఏసీబీ అధికారులు ఆమెను పట్టుకున్నారు. ఏసీబీ అధికారులకు పట్టుబడిన తర్వాత మణిహారిక బోరున విలపించారు.

## ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ఇంటికి జీహెచ్ఎంసీ నోటీసులు..

సామాన్యుడి అస్త్రం, జూబ్లీహిల్స్




ప్రముఖ సీనియర్ నిర్మాత అల్లు అరవింద్ కు జిహెచ్ఎంసి అధికారులు నోటీసులు జారీ చేశారు. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 45 లోని అల్లు అరవింద్ బిజినెస్ పార్క్' పేరుతో ఒక భవనం నిర్మించారు. నాలుగు అంతస్తుల వరకు జిహెచ్ఎంసి నుంచి అను మతులు తీసుకున్నారు అయితే కొద్ది రోజుల క్రితం అదనంగా పెంట్ హౌస్ నిర్మించడంతో అధికారులు నోటీసులు జారీ చేశారు. జూబ్లీహిల్స్లోని ఆయనకు సంబంధించిన వాణిజ్య భవనంపై అనుమతులు లేకుండా పెంట్హౌస్ నిర్మించడమే ఇందుకు కారణం. ఈ అక్రమ నిర్మాణాన్ని ఎందుకు కూల్చివేయకూడదో వివరణ ఇవ్వాలని అధికారులు ఆ నోటీసులో స్పష్టం చేశారు. అల్లు అరవింద్ జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45లో సుమారు వెయ్యి గజాల స్థలంలో 'అల్లు బిజినెస్ పార్క్' పేరుతో ఒక వాణిజ్య భవనాన్ని నిర్మించారు. గ్రౌండ్ ఫ్లోర్తో పాటు మరో నాలుగు అంతస్తుల నిర్మాణానికి ఆయన జీహెచ్ఎంసీ నుంచి అధికారికంగా అనుమతు లు పొందారు. ఈ భవనం నిర్మాణం సుమారు ఏడాది క్రితమే పూర్తయింది. అయితే, ఇటీవల ఈ భవనంపైన నిబంధనలకు విరుద్ధంగా అదనంగా ఒక పెంట్హౌస్ను నిర్మించారు. ఈ విషయం జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారుల దృష్టికి రావడంతో వారు రంగంలోకి దిగారు. ముందస్తు అనుమతులు లేకుండా నిర్మించిన ఈ పెంట్హౌస్ను అక్రమ నిర్మాణంగా పరిగణించి, సోమవారం అల్లు అరవింద్కు నోటీసులు జారీ చేశారు. తగిన వివరణ ఇవ్వని పక్షంలో చట్ట ప్రకారం కూల్చివేత చర్యలు చేపట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## తెలంగాణ ధిక్కారకవి కాళోజి

**జనజాగృతి కళా సమితి అధ్యక్షుడు ముక్కెర సంపత్ కుమార్**

హుస్నాబాద్



తెలంగాణ జనావళికి ధైర్యాన్ని నూరిపోసి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించిన ప్రజాకవి, ధిక్కారకవి కాళోజీ అని జనజాగృతి కళా సమితి అధ్యక్షుడు ముక్కెర సంపత్ కుమార్ అన్నారు. స్వాతంత్ర్య పోరాట యోధుడు కాళోజీ నారాయణరావు 112వ జయంతి సందర్భంగా మంగళవారం హుస్నాబాద్ జనజాగృతి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన జ్ఞాపకాలను గుర్తు చేశారు. నియంతలాంటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాటం చేశాడని అన్నారు. అనంతరం తెలంగాణ ప్రాంతాన్ని ఆక్రమించిన సీమాంధ్ర వలసవాద పాలకులను ఎండగట్టాడని గుర్తు చేశారు. ప్రజలంతా ఆత్మవిశ్వాసంతో ఎదుగుతూ స్వయం పాలకులుగా మారాలనీ నిరంతరం బోధించే వారిని గుర్తు చేశారు. ఆయన పుట్టినరోజును తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా జరుపుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు.

**పొన్నం సత్తయ్య పురస్కారం పట్ల హర్షం:**

ప్రసిద్ధ జానపద గాయని, తెలుగుతోపాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ వంటి అనేక భాషలలో జానపదాలను, దేవుని పాటలను ఆలపించిన అంతడుపుల రమాదేవికి పొన్నం సత్తయ్య గౌడ్ స్మారక జీవిత సాఫల్య పురస్కారం ప్రకటించడం పట్ల జన జాగృతి కళా సమితి పక్షాన ముక్కెర సంపత్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ముక్కెర సంపత్ కుమార్, నాయకులు లావుడియా వీరన్న నాయక్, కొలుగూరి అశోక్, బోయిని రాజశేఖర్, బత్తుల మహేందర్, పొన్నాల వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మానవుడి మనుగడకు చెట్లే జీవనాధారం ఎస్ఐ బోయిని సౌజన్య

బెజ్జంకి





మానవాళి మనుగడకు చెట్లే జీవనాధారమని ఎస్ఐ బోయిని సౌజన్య అన్నారు. ప్రతి ఒక ఉద్యోగి వారి తల్లి పేరిట ఒక మొక్కను నాటాలనే కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ ఆవరణలో మంగళవారం ఎస్ఐ సౌజన్య, వారి సిబ్బందితో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎస్సై బోయిని సౌజన్య మాట్లాడుతూ పచ్చని చెట్లు ఆరోగ్యాన్ని కాపాడుతాయని, ఆయుష్షును పెంచుతాయని అన్నారు. భవిష్యత్తు తరాలకు చెట్లు తరగని సంపద అని, ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి, వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శంకర్ రావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# డీఎంకేకు నిద్రలేకుండా చేస్తున్న విజయ్!

విమర్శలు, వ్యంగ్యాస్త్రాలను(ట్రోల్స్‌మీమ్స్) పట్టించుకోకుండా తమిళ రాజకీయాల్లో సరికొత్త సంచలనం దిశగా సినీ హీరో విజయ్ అడుగులేస్తున్నారు. మీట్ ది పీపుల్ పేరిట ఈ శనివారం నుంచి రాష్ట్ర పర్యటనలు చేపట్టను న్నారు. అయితే జనాల్లోకి వెళ్లే క్రమంలో.. తమిళనాడు డీజీపీకి ఆయన ఓ లేఖ రాశారు. తన పర్యటనల రిత్యా అవసరమైన భద్రత కల్పించాలంటూ విజ్ఞప్తి చేశారాయన. ఈ క్రమంలో సంచలన ఆరోపణలకే దిగారాయన. తన రాజకీయ పార్టీ తమిళగ వెట్రి కళగంకు బలమైన పునాది వేయడం మాత్రమే కాదు.. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో విజయంతో అధికార కైవసమే లక్ష్యంగా విజయ్ అడుగులేయబోతున్నారు. సెప్టెంబర్ 13వ తేదీన తిరుచ్చి నుంచి ప్రత్యేక ప్రచార రథం బయల్దేరనుంది. అలా మొత్తం 38 జిల్లాల్లో పర్యటిస్తూ.. ప్రజలతో మమేకం అయ్యేలా కార్యక్రమాలతో (సభలు, సమావేశాలు, ర్యాలీలు, ముఖాముఖి, రౌండ్ టేబుల్ మీటింగ్స్) నిర్వహిస్తుంది. డిసెంబర్ 20వ తేదీన మధురైలో సభ ద్వారా టీవీకే విజయ్ మీట్ ది పీపుల్ పర్యటన ముగియనుంది. అయితే.. టీవీకే చర్యలతో అధికార డీఎంకే నేతలకు నిద్రలేకుండా పోతోందని విజయ్ అంటున్నారు. టీవీకే కేడర్‌పై వరుసగా కేసులు పెట్టడాన్ని ఖండిస్తూ ఓ బహిరంగ ప్రకటన విడుదల చేశారాయన. ఆ పార్టీ కార్యదర్శి ఆనంద్‌తో పాటు తిరుచ్చి పార్టీ విభాగం నేతలపైనా తాజాగా కేసు నమోదు అయ్యింది. అయితే.. ఈ పరిణామంపై విజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టీవీకేకు అధికారంలో ఉన్నపార్టీ భయపడుతోందా? అని ప్రశ్నించారాయన. డీఎంకే ఇప్పుడు టీవీకే గురించే ఆలోచించడం మొదలుపెట్టింది. 24 గంటలూ అదే ఆలోచనతో ఉంటోంది. ఆ పార్టీ నేతలకు నిద్ర కరువైంది. ఈ క్రమంలోనే పోలీసులపై ఒత్తిడి చేస్తూ కేసులు పెట్టిస్తోంది. కొంపదీసి.. టీవీకేకు డీఎంకే భయపడుతోందా? అని ప్రశ్నించారాయన.



తమిళనాడు రాజకీయాల్లో తారలకు ప్రజలు అధికారం కట్టబెట్టడం కొత్తేం కాదు. శివాజీ గణేషన్, విజయ్‌కాంత్, శరత్‌కుమార్, కమల్‌హాసన్.. ఇలా ఎందరో తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. రజినీకాంత్ లాంటి భారీ ఫ్యాన్‌ఫాలోయింగ్ ఉన్న తార ఆ దిశగా అడుగు వేసినట్లే వేసి.. వెనక్కి వెళ్లిపోయారు. అయితే.. ఎంజీఆర్, జయలలిత ఏకంగా ముఖ్యమంత్రులు అయ్యారు. వీళ్లందరితో పోల్చుకుంటే.. విజయ్‌కు ఇప్పుడున్న మాస్ ఫాలోయింగ్ చాలాచాలా ఎక్కువే. ఆ అభిమానాన్నే ఓటు బ్యాంకుగా మార్చుకోవాలని విజయ్ ఉవ్విళ్లూరుతున్నారు. తమిళనాడులో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్న వేళ, విజయ్ చేపట్టిన "మీట్ ది పీపుల్" పర్యటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. విజయ్ గత ఏడాది రాజకీయాల్లోకి అడుగుపెట్టి, రెండు మానాడు(మహానాడు)లను విజయవంతంగా నిర్వహించారు. మదురైలో జరిగిన రెండో మహానాడులో ప్రజల మధ్యకి వస్తున్నట్టు ప్రకటించి.. రాజకీయ ప్రత్యర్థి డీఎంకే, సైద్ధాంతిక విరోధి బీజేపీ లతోనే తమ పోరాటం అని కుండబద్దలు కొట్టారు. తాను, తన టీవీకే ఏ కూటమిలో భాగం కాబోమని.. కలిసొచ్చే పార్టీలకు రేపు అధికారం గనుక దక్కితే వాటా ఇస్తామని చెప్పారు. విజయ్ ఈ ప్రకటన అక్కడి రాజకీయాల్లో అలజడి రేపింది. పలు పార్టీలోని సీనియర్ నేతలు విజయ్ ఆఫర్‌కు టెంప్ట్ అవుతున్నారు. ప్రధాన ప్రతిపక్షం అన్నాడీఎంకేలో అసంతృప్త నేతలతో పాటు ఓట్ షేరింగ్ ఉన్న పార్టీలు, కుల ఓట్లను రాబట్టే పార్టీలు సైతం విజయ్ టీవీకేతో కూటమిగా ముందుకు వెళ్లాలని భావిస్తున్నాయి. ప్రజల సమస్యలపై నేరుగా స్పందించేందుకు, వారి అభిప్రాయాలను స్వీకరించేందుకు ఈ పర్యటనను ప్రజా ఉద్యమంగా మార్చాలని విజయ్ భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో విజయ్ మీట్ ది పీపుల్‌పై అధికార డీఎంకే ఓ కన్నేసింది. విజయ్ పర్యటనను నిశితంగా పరిశీలించాలని, ప్రత్యర్థి వ్యూహానికి చెక్ పెట్టేలా పునరాలోచనలు చేయాలని ఆ పార్టీ అధినేత, సీఎం స్టాలిన్ సీనియర్లకు సూచించినట్లు తెలుస్తోంది. అయితే టీవీకే కేడర్‌పై ఈ సమయంలోనే కేసులు నమోదు అవుతుండడంతో డీఎంకేపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే విజయ్ మాత్రం ఇలాంటివాటికి వెనకడుగు వేయబోనని అంటున్నారు. 1967లో అన్నాదురై కాంగ్రెస్ ఆధిపత్యానికి గండికొట్టినట్లు.. 1977 అన్నాడీఎంకేతో ఎంజీఆర్ డీఎంకేను గద్దె దించినట్లు.. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిపోరుతో అధికారం కైవసం చేసుకుని తానూ చరిత్ర సృష్టిస్తానని చెబుతున్నారు. జనంలోకి వెళ్తున్న విజయ్.. రెండు నెలలపాటు నాన్‌స్టాప్ పర్యటనలు చేపట్టబోతున్నారు. మొదటి విడతలో 10 జిల్లాల్లో పర్యటించేందుకు రూట్‌మ్యాప్ సిద్ధం చేశారు. శనివారం కీలక కార్యక్రమాలు జరుగుతాయి. ఆదివారం ఒకే ఒక్క కార్యక్రమం నిర్వహిస్తారు. మధ్యలో సెప్టెంబర్ 27, అక్టోబర్ 25వ తేదీన చెన్నైకి విజయ్ చేరుకుంటారు. పార్టీ ప్రకటన నుంచి మానాడు విజయవంతం దాకా.. విజయ్ వెంట నడిచింది యువతే. కాబట్టి యువత మద్దతుతోనే తన పర్యటనలను విజయవంతం చేసుకోవాలని విజయ్ భావిస్తున్నట్లు స్పష్టమవుతోంది.

# నేపాల్‌లో సైనిక పాలన?

నేపాల్‌లో రాజకీయ సంక్షోభం నెలకొంది. యువత హింసాత్మక ఆందోళనలకు దిగొచ్చిన కేపీ శర్మ ఓలీ తన ప్రధాని పదవికి రాజీనామా చేశారు. సైన్యం సూచన మేరకే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తనను సురక్షితంగా దేశం దాటించాలనే షరతు మీద ఆయన సైన్యం చెప్పింది చేసినట్లు అక్కడి మీడియా కథనాలు ఇస్తోంది. నేపాల్‌లో సోషల్ మీడియా బ్యాన్ యువతకు కోపం తెప్పించింది. ఇది అవినీతిని ప్రశ్నించే గొంతుకలను అణచివేయడమేనంటూ ప్రభుత్వ వ్యతిరేక నిరసనలకు దిగింది. అదే సమయంలో నేపాల్ నేతల వారసుల విలాసాలపైనా అందుబాటులో ఉన్న టిక్‌టాక్ లాంటి ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా నిలదీసింది. ఈ క్రమంలో సోమవారం ఆ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. సైన్యాన్ని రంగంలోకి దించినా.. పరిస్థితి ఏమాత్రం చల్లారలేదు. ఖాట్మండు సహా పలు ప్రాంతాల్లో జరిగిన ఆందోళనల్లో 19 మంది మరణించారు. దీంతో.. రాత్రికి రాత్రే ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. అయితే.. సోషల్ మీడియాపై బ్యాన్ ఎత్తేసినప్పటికీ.. వరుసగా రెండోరోజు మంగళవారం కూడా ఆందోళనకారులు తమ నిరసనలు కొనసాగించారు. ఈ క్రమంలో.. ఖాట్మండులోని అధ్యక్ష భవనం శీతల్ నివాస్‌తో పాటు ప్రధాని ఓలీ నివాసం, కార్యాలయంలోకి చొచ్చుకెళ్లారు. విధ్వంసం సృష్టించడంతో పాటు వాటికి నిప్పు పెట్టారు. ఈ క్రమంలో దాడి దృశ్యాలు.. నెట్టింటకు చేరాయి. అధ్యక్షుడు రామ్ చంద్ర పౌడెల్ ప్రైవేట్ నివాసంతో పాటు నేపాల్ కాంగ్రెస్ భవనం, పలువురు నేతల ఇళ్లనూ



నిరసనకారులు వదల్లేదు. అదే సమయంలో.. అంతేకాదు ఆయన కార్యాలయంలోకి ఆందోళనకారులు చొరబడిన పరిస్థితులు ఏర్పడ్డాయి. వరుసగా మంత్రులు రాజీనామా చేయడం.. హింసాత్మక ఆందోళనలు మరింత ఉధృతరం కావడం, అదే సమయంలో సైన్యం ఒత్తిడితో ఆయన రాజీనామా చేసినట్లు సమాచారం. నేపాల్‌లో సైనిక పాలనా?.. లేకుంటే కొత్త ప్రధానిని ఎన్నుకుంటారా? అనే దానిపై సాయంత్రం లోగా స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

తాజా పరిస్థితుల దృష్ట్యా ఖాట్మండులో నిరవధిక కర్ఫ్యూ విధించారు. అయినప్పటికీ ఆ దేశాలను ధిక్కరిస్తూ నిరసనకారులు ఆందోళన కొనసాగిస్తున్నారు. మరోవైపు.. ఇవాళ సాయంత్రం ఆల్‌పార్టీ మీటింగ్‌కు పిలుపు ఇచ్చిన ప్రధాని ఓలీ..ఈలోపే అనూహ్య నిర్ణయం తీసుకోవడం విశేషం.

**ప్రధాని ఓలీకి వరుస దెబ్బలు**

ఆందోళనలు కొనసాగుతున్న సమయంలో నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీకి రాజకీయంగా వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. నిరసనలు హింసాత్మకంగా మారడంతో నైతిక బాధ్యత వహిస్తూ హోంమంత్రి రమేశ్ లేఖక్ సోమవారం తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆపై పదవి నుంచి వైదొలుగుతున్నట్లు ఆ దేశ వ్యవసాయ శాఖ మంత్రి రామ్‌నాథ్ అధికారి ప్రకటించారు. తాజా యువత ఆందోళనలకు మద్దతుగా నీటి సరఫరా శాఖ మంత్రి ప్రదీప్ యాదవ్ రాజీనామా చేశారు. అయితే ఈ వరుస రాజీనామాలను యువత పట్టించుకోలేదు. కర్ఫ్యూ, ఆంక్షలను ఛేధించుకుని మరీ వెళ్లి రాజీనామా చేసినవాళ్లతో పాటు ఇతర నేతల ఇళ్లకు నిప్పంటిస్తూ వస్తున్నారు. పలువురు నేతల నివాసాలతో పాటు వాళ్ల ప్రైవేట్ ఆస్తులకూ నిరసనకారులు నిప్పుపెట్టినట్లు స్థానిక మీడియా వెల్లడించింది.

**భారతీయులకు అడ్వైజరీ**

నేపాల్ ఆందోళనల దృష్ట్యా భారతీయులకు భారత విదేశాంగశాఖ ఓ అడ్వైజరీ జారీ చేసింది. "నేపాల్‌లో జరుగుతున్న పరిణామాలను మేము నిశితంగా పరిశీలిస్తున్నాం. ఖాట్మాండు సహా నేపాల్‌లోని ఇతర నగరాల్లో అధికారులు కర్ఫ్యూ విధించినట్లు గమనించాం. అనేకమంది ప్రజలు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాము. అక్కడి అధికారుల సూచనలు అనుసరిస్తూ.. నేపాల్‌లోని భారత పౌరులు అప్రమత్తంగా ఉండాలి" అని విదేశాంగశాఖ పేర్కొంది. నేపాల్ ప్రభుత్వం శాంతియుత మార్గాలు, చర్చల ద్వారా సమస్యను పరిష్కరిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపింది.

## రణరంగంగా హిమాలయ దేశం..
## నేపాల్‌లోని భారతీయుల కోసం టోల్‌ఫ్రీ నంబర్లు ఏర్పాటు

నేపాల్‌లో అవినీతిపై యువత కదం తొక్కింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నేపాలీ యువత చేపట్టిన ఆందోళనలు ఉధృతమయ్యాయి. వేల మంది ఆందోళనకారులు రోడ్లపైకి వచ్చి నిరసన వ్యక్తంచేస్తున్నారు. కర్ఫ్యూని సైతం లెక్కచేయకుండా వీధుల్లోకి వచ్చి రహదారులను దిగ్బంధించారు. ఈ ఆందోళనలతో హిమాలయ దేశం రణరంగాన్ని తలపిస్తోంది. ఈ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. నేపాల్‌లోని భారతీయుల సహాయార్థం కాఠ్మాండూలోని భారత రాయబార కార్యాలయం టోల్‌ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేసింది. భారతీయ పౌరులు ఏదైనా అత్యవసర పరిస్థితిలో లేదా సాయం అవసరమైతే వెంటనే 977-980 860 2881, 977-981 032 6134 నంబర్లను సంప్రదించాలని సూచించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు చేసింది.

**భారతీయులకు కీలక అడ్వైజరీ**

మరోవైపు యువత ఆందోళనతో భారత్ అప్రమత్తమైంది. ఈ మేరకు నేపాల్‌లోని భారతీయులకు కీలక అడ్వైజరీ జారీ చేసింది. ప్రస్తుతం అక్కడ జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపింది. అక్కడ భారతీయ పౌరులు జాగ్రత్తగా, సురక్షితంగా ఉండాలని సూచించింది. స్థానిక అధికారుల మార్గదర్శకాలను పాటించాలని పేర్కొంది. ఈ మేరకు విదేశాంగ మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల



చేసింది. 'నిన్నటి నుంచి నేపాల్‌లో జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నాము. చాలా మంది యువకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం. రాజధాని కాఠ్మాండు సహా అనేక నగరాల్లో అధికారులు కర్ఫ్యూ విధించారు. నేపాల్‌లోని భారతీయ పౌరులు జాగ్రత్తగా ఉండాలి. అక్కడి అధికారులు జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలి' అని ప్రకటనలో తెలిపింది.

## భారత్‌కు వ్యతిరేకంగా సెనెటర్ వ్యాఖ్యలు..
## క్షమాపణలు చెప్పాలన్న ఆస్ట్రేలియా ప్రధాని

**ఇంటర్నెట్‌డెస్క్:** భారత్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసిన సెనెటర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ సూచించారు. ఆస్ట్రేలియాలో కొంతకాలంగా వలసదారులకు వ్యతిరేకంగా పెద్దఎత్తున జరుగుతున్న నిరసనల నేపథ్యంలో ఆమె చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఆస్ట్రేలియాలో పెరుగుతోన్న జీవనవ్యయాలకు భారత వలసదారులను నిందిస్తూ సెంటర్ రైట్ లిబరల్ పార్టీకి చెందిన సెనెటర్ జసింటా ప్రిన్స్ విమర్శలు చేశారు. తమకు ఓట్లు పడేలా భారతీయ వలసదారులను రప్పిస్తున్నారని ఈసందర్భంగా ఆల్బనీస్‌కు చెందిన ఆస్ట్రేలియన్ లేబర్ పార్టీ పైనా ఆమె వ్యాఖ్యలు చేశారు. "ఆస్ట్రేలియాకు వలస వచ్చిన భారతీయుల సంఖ్య భారీగా ఉంది. ఆ సంఖ్యను లేబర్ పార్టీకి వచ్చిన ఓటింగ్‌లో మనం చూడొచ్చు" అని ప్రైస్ అన్నారు. ఈ వ్యాఖ్యలు ఆస్ట్రేలియన్–ఇండియన్ కమ్యూనిటీలో తీవ్ర ఆగ్రహానికి దారితీశాయి వెంటనే ఆమె క్షమాపణలు చెప్పాలని వారంతా డిమాండ్ చేశారు. సొంత పార్టీ కూడా ఆమె వైఖరిని ఖండించింది. ప్రైస్ విమర్శలపై ఆల్బనీస్ స్పందించారు. "భారత కమ్యూనిటీకి చెందిన ప్రజలను ఆ వ్యాఖ్యలు బాధించాయి. ఆమె వెంటనే క్షమాపణలు చెప్పాలి. ఆమె సొంత పార్టీ నేతలు కూడా అదే

## పాక్ వంకర బుద్ధి..
## ప్రధాని, ఆర్మీ చీఫ్ మధ్య వైరం అంటూ ఫేక్ ప్రచారం

**ఇంటర్నెట్ డెస్క్:** ఆపరేషన్ సిందూర్ సమయంలో పెద్దఎత్తున ఫేక్ ప్రచారానికి తెరలేపిన పాకిస్థాన్.. దాన్ని ఇంకా కొనసాగిస్తోంది. సామాజిక మాధ్యమాల వేదికగా భారత్‌పై విషం చిమ్ముతోంది.




భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొన్ని అనుకూల ఎక్స్ హ్యాండిళ్ల నుంచి ఒకేతరహా ప్రచారం చేయిస్తోంది. దీన్ని పీఐబీ ఫ్యాక్ట్ చెక్ సమర్థంగా తిప్పికొట్టింది. భారత ప్రధాని నరేంద్రమోదీ, భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదిల మధ్య చెడిందంటూ ఓ కల్పిత ప్రచారానికి పాక్ తెరతీసింది. యుద్ధ సామగ్రిని అప్‌గ్రేడ్ చేయకుండా పాక్‌తో వివాదం పెట్టుకోవడం భారత ఆర్మీకి ఏమాత్రం ఇష్టం లేదనేది ఆ పోస్టుల సారాంశం. ఒకేతరహా సందేశం వేర్వేరు అకౌంట్ల నుంచి రావడంతో పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ విభాగం అప్రమత్తమైంది. ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్న ఈ సమాచారం పూర్తిగా అవాస్తవమని స్పష్టంచేసింది. ఇలాంటి అసత్య ప్రచారాలపై అప్రమత్తంగా ఉండాలంటూ పౌరులకు సూచించింది.

## ఆశ లేకపోతే.. జీవితమే లేదు



కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో అధికార మార్పిడి వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మరోసారి స్పందించారు. ఈ మేరకు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆశ లేకపోతే.. జీవితమే లేదని, కాలమే అన్నింటికీ సమాధానం చెబుతుందంటూ పేర్కొన్నారు. ప్రముఖ జాతీయ మీడియా ఇండియా టుడే కాంక్లేవ్ సౌత్ 2025 సదస్సులో డీకే శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'కాంగ్రెస్ ప్రభుత్వంలోని రెండో సగభాగం ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారా..?' అన్న ప్రశ్న ఆయనకు ఎదురైంది. దీనికి డీకే స్పందిస్తూ.. 'నేను దీనికి సమాధానం చెప్పలేను. కాలమే అన్నింటికీ సమాధానం చెబుతుంది. ఈ ప్రపంచంలో ఎవరైనా సరే ఆశతో జీవించాలి. ఆశ లేకపోతే.. జీవితమే లేదు' అంటూ చెప్పుకొచ్చారు. సీఎం మార్పు నిర్ణయం పూర్తిగా కాంగ్రెస్ హైకమాండదేనని తెలిపారు. హైకమాండ్ నిర్ణయం, ఆదేశాల ప్రకారం ముందుకెళ్తామని చెప్పారు. హైకమాండ్ ఏం నిర్ణయిస్తే.. దాన్ని అంగీకరిస్తామని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఆయన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.

## హిమాచల్‌లో వరదలు..
## రూ.1500 కోట్ల తక్షణ సాయం



**ఇంటర్నెట్ డెస్క్:** భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమైన హిమాచల్ ప్రదేశ్‌కు తక్షణ సాయం కింద ప్రధాని మోదీ రూ.1500 కోట్లు ప్రకటించారు. రాష్ట్రంలోని వరద ప్రభావిత, కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో పరిస్థితులను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. ఈ క్రమంలోనే మృతుల బంధువులకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున పరిహారం ప్రకటించారు. హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే అనంతరం ప్రధాని మోదీ కాంగ్రాలో ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు, గవర్నర్ శివప్రతాప్ శుక్లా తదితరులతో సమావేశమయ్యారు. సహాయక, పునరావాస చర్యలను సమీక్షించారు. నష్టాన్ని అంచనా వేశారు. ఈ సందర్భంగా వరద బాధితులను పరామర్శించారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో రాష్ట్రం వెన్నంటే ఉంటామని.. వరద ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు అన్ని విధాలా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. సహాయక చర్యల్లో నిమగ్నమైన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సైన్యం, రాష్ట్ర యంత్రాంగం సేవలను ప్రధాని మోదీ ప్రశంసించారు. ఇదిలా ఉండగా.. వరద నష్టాలను అంచనా వేసేందుకు కేంద్ర బృందాలు ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్‌లో పర్యటించాయి. ఈ నేపథ్యంలో కేంద్ర బృందాల నివేదికలతో రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన విజ్ఞప్తుల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని మోదీ తెలిపారు. అనంతరం పంజాబ్‌లో పర్యటించనున్నారు.

## శృతిమించిన 'జెన్‌జీ' నిరసనలు..
## మాజీ ప్రధాని భార్యను చంపేశారు



**కాఠ్మాండు:** నేపాల్ రాజధాని కాఠ్మాండులో జరిగిన ఘోర ఘటన కలకలం రేపుతోంది. ఆందోళన కారులు నేపాల్ రాజధాని కాఠ్మాండూలో మాజీ ప్రధాని జాలనాథ్ ఖనాల్ సతీమణి రాజ్యలక్ష్మి చిత్రకార్ ఆందోళనకారుల దాడిలో ప్రాణాలు కోల్పోయారు. సోషల్ మీడియా,అవినీతికి వ్యతిరేకంగా జనరేషన్ జెడ్ చేపట్టిన ఉద్యమంతో ప్రధాని కేపీ ఓలీ రాజీనామా చేశారు. మాజీ ప్రధాని కేపీఓలీతో పాటు పలువురు మంత్రులు దేశం విడిచి పారిపోయినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో మరింత రెచ్చిపోయిన ఆందోళన కారులు కాఠ్మాండూలోని డల్లూ ప్రాంతంలో మాజీ ప్రధాని జాలనాథ్ ఖనాల్ ఇంటిని ముట్టడించారు. ఖనాల్ సతీమణి రాజ్యలక్ష్మి చిత్రకార్‌ను ఇంట్లో బంధించి, ఇంటికి నిప్పుపెట్టారు. మంటల్లో చిక్కుకున్న రాజ్యలక్ష్మిని కిర్తిపూర్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆమె ప్రాణాలు కోల్పోయారు. మాజీ ప్రధాని ఖనాల్ సతీమణి రాజ్యలక్ష్మి మరణంపై రాజకీయ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. భద్రతా వ్యవస్థపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

# తెరపైకి నితిన్ - శ్రీను వైట్ల కాంబినేషన్



వరుస ఫ్లాపులతో సతమతమవుతున్న టాలీవుడ్ స్టార్ హీరో నితిన్, దర్శకుడు శ్రీన్ వైట్ల కలిసి ఒక సినిమా చేయబోతున్నట్లు వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. గత కొన్ని రోజులుగా వీరిద్దరికి సరైన హిట్లు పడలేదన్న విషయం తెలిసిందే. 2016 నుంచి 2025 మధ్య నితిన్ నటించిన సినిమాలలో భీష్మ మాత్రమే మంచి విజయాన్ని అందుకుంది. ఇటీవల భారీ అంచనాలతో వచ్చిన తమ్ముడు చిత్రం కూడా బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచింది. దీంతో నితిన్ తన తదుపరి ప్రాజెక్టుల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. అయితే ఈ సమయంలోనే కెరీర్ పరంగా కీలక నిర్ణయం తీసుకోవాల్సిన టైంలో కొన్ని సంవత్సరాలుగా సరైన హిట్ లేని దర్శకుడు శ్రీను వైట్లతో జతకట్టబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. వీరిద్దరి కలయికలో రాబోతున్న సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించనుందని తెలుస్తోంది. శ్రీను వైట్ల విషయానికొస్తే బాద్‌షా తర్వాత ఆయన నుంచి వచ్చిన ఏ సినిమా కూడా ఆశించిన విజయం సాధించలేకపోయింది. ఇటీవల ఆయన రూపొందించిన విశ్వం చిత్రం కూడా పర్వాలేదనిపించినా కమర్షియల్‌గా సక్సెస్ కాలేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ కాంబినేషన్ నిజంగానే కార్యరూపం దాల్చుతుందా లేదా అనేది ఇంకా క్లారిటీ లేదు.



# పీటర్ హెయిన్ టీంతో యాక్షన్ షెడ్యూల్.. సాయి దుర్గ తేజ్ షెడ్యూల్ ఇదే

టాలీవుడ్‌లో మంచి ఫ్యాన్ బేస్ ఉన్న యాక్టర్లలో ఒకడు సాయి దుర్గ తేజ్. ఈ క్రేజీ యాక్టర్ నటిస్తోన్న పాన్ ఇండియా చిత్రం సంబరాల యేటి గట్టు రోహిత్ కేపీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కే నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మిస్తున్నారు. రూ.125 కోట్ల బడ్జెట్‌తో భారీ స్థాయిలో తెరకెక్కుతోంది. ఇటీవలే కార్మికుల వేతన సమస్యపై ఇండస్ట్రీ బంద్ ప్రకటించిన నేపథ్యంలో షూటింగ్ నిలిచిపోయింది. అయితే తాజా కథనం ప్రకారం ఈ మూవీ చిత్రీకరణ మళ్లీ మిడ్ సెప్టెంబర్‌లో మొదలు కానుంది. పాపులర్ యాక్షన్ కొరియోగ్రఫర్ పీటర్ హెయిన్స్ పర్యవేక్షణలో యాక్షన్ సీక్వెన్స్‌తో ఈ షెడ్యూల్ మొదలు కానుందన్న వార్త ఇప్పుడు నెట్టింట హల్‌చల్ చేస్తోంది. ఖరీదైన సెట్స్‌లో విదేశీ ఫైటర్లతో సాయిధరమ్ తేజ్ యాక్షన్ పార్ట్‌ను షూట్ చేయనున్నారట. ఈ సీక్వెన్స్ తర్వాత విలన్‌గా నటిస్తున్న ఓ బాలీవుడ్ సూపర్ స్టార్ కాంబినేషన్, సాయి దుర్గతేజ్‌తో వచ్చే క్లైమాక్స్ షూట్ ఉండబోతున్నట్టు సమాచారం. ఈ రెండు యాక్షన్ ప్యాక్‌డ్ షెడ్యూల్స్‌తో షూటింగ్ మొత్తం పూర్తి కానుందట. ఇప్పటికే పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. సీజీఐ, వీఎఫ్ఎక్స్ పనులు జెట్‌స్పీడ్‌లో సాగుతున్నాయి. ప్రేక్షకులకు అన్ని ఫార్మాట్లలో వినోదాన్ని అందించేలా సినిమాను రెడీ చేస్తున్నారు మేకర్స్. ఈ చిత్రంలో సాయి దుర్గ తేజ్ ఇదివరకెన్నడూ కనిపించని అత్యంత పవర్ ఫుల్ రోల్‌లో కనిపించబోతుండగా.. ఈ పాత్ర కోసం ప్రత్యేకంగా శిక్షణ కూడా తీసుకున్నాడని టాక్. ఎస్‌వైజీలో ఐశ్వర్య లక్ష్మి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. జగపతిబాబు, శ్రీకాంత్, సాయికుమార్, అనన్య నాగళ్ల, రవి కృష్ణ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళంలో విడుదల కానుంది. రిలీజ్ డేట్‌పై త్వరలోనే క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్.

# ఆల్‌టైమ్ ఆసియా టీ20 జట్టు: భారత్ నుంచి ఐదుగురు.. యువీకి నో ఛాన్స్

ఆసియా కప్- 2025 టోర్నీకి రంగం సిద్ధమైంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా సెప్టెంబరు 9- 28 వరకు టీ20 ఫార్మాట్లో ఈసారి ఈ ఈవెంట్‌ను నిర్వహించనున్నారు. భారత్ ఆతిథ్య దేశంగా వ్యవహరించనుండగా.. టీమిండియాతో పాటు శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్, అఫ్గనిస్తాన్, ఒమన్, యూఏఈ, హాంకాంగ్ ఈ టోర్నీలో పాల్గొంటున్నాయి.

**భారత్ నుంచి ఐదుగురు**

ఇందుకోసం ఇప్పటికే ఎనిమిది జట్లు యూఏఈకి చేరుకుని.. అన్ని విధాలా సన్నద్ధమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ బ్రెట్ లీ.. ఆసియా ఉత్తమ టీ20 జట్టును ఎంచుకున్నాడు. ఇందులో ఐదుగురు టీమిండియా స్టార్లకు చోటిచ్చిన ఈ ఆసీస్ దిగ్గజం.. బంగ్లాదేశ్ నుంచి ఒక్కరిని కూడా ఎంపిక చేయలేదు.

**యూఏఈ నుంచి ఇద్దరు**

అయితే, అనూహ్యంగా యూఏఈ నుంచి ఇద్దరు.. హాంకాంగ్ నుంచి ఒక ఆటగాడికి బ్రెట్ లీ తన జట్టులో చోటివ్వడం విశేషం. ఇక పాకిస్తాన్ నుంచి ఇద్దరిని ఎంచుకున్న బ్రెట్ లీ... స్పిన్ విభాగంలో శ్రీలంక, అఫ్గనిస్తాన్ ప్లేయర్లకు అవకాశం



ఇచ్చాడు. అయితే, బ్రెట్ లీ ఎంచుకున్న జట్టులో టీమిండియా టీ20 ప్రపంచకప్ విజేతలు యువరాజ్ సింగ్ (2007), సూర్యకుమార్ యాదవ్ (2024)లకు మాత్రం చోటు ఇవ్వకపోవడం గమనార్హం.

**ధోని, రో- కో తమకు తామే సాటి**


ఐసీసీ తొలిసారి ప్రవేశపెట్టిన పొట్టి క్రికెట్ ప్రపంచకప్ గెలిచిన కెప్టెన్‌గా ధోని పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది. 2007లో భారత్ వరల్డ్‌కప్ గెలవడంలో యువీది కూడా కీలక పాత్ర. ఇక అంతర్జాతీయ టీ20 ఫార్మాట్లో అత్యధిక రన్‌స్కోరర్ రోహిత్ శర్మ (4231 పరుగులు). ఇక మూడో స్థానంలో విరాట్ కోహ్లి (4188) ఉన్నాడు. 2024లో కెప్టెన్‌గా రోహిత్ పొట్టి ప్రపంచకప్ గెలవగా.. కోహ్లి ఖాతాలో మరో టైటిల్ చేరింది. వీరితో పాటు హార్దిక్ పాండ్యా, జస్‌ప్రీత్ బుమ్రా కూ డా టీమిండియాను చాంపియన్‌గా నిలపడంలో తమ వంతు పాత్ర పోషించారు. ఈ టోర్నీ తర్వాత రోహిత్- కోహ్లి.. ఇద్దరూ అంతర్జాతీయ టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించారు

**బ్రెట్ లీ ఎంచుకున్న ఆసియా ఆల్‌టైమ్ టీ20 ప్లేయింగ్ ఎలెవన్**

విరాట్ కోహ్లి (ఇండియా), రోహిత్ శర్మ (ఇండియా), మొహమ్మద్ రిజ్వాన్ (పాకిస్తాన్), బాబర్ హయత్ (హాంకాంగ్), మహేంద్ర సింగ్ ధోని (ఇండియా), హార్దిక్ పాండ్యా (ఇండియా), వనిందు హసరంగ (శ్రీలంక), రషీద్ ఖాన్ (అఫ్గనిస్తాన్), అమ్జద్ జావేద్ (యూఏఈ), మొహమ్మద్ నవీద్ (యూఏఈ), హ్యారిస్ రవూఫ్ (పాకిస్తాన్), జస్‌ప్రీత్ బుమ్రా (ఇండియా).

# వారిద్దరిని మిస్ అవ్వడం లేదు..అన్నింటికీ మేము రెడీ: పాక్ కెప్టెన్

ఆసియాకప్-2025కు రంగం సిద్ధమైంది. అబుదాబి వేదికగా మరి కొన్ని గంటల్లో అఫ్గానిస్తాన్-యూఏఈ మ్యాచ్‌తో ఈ మెగా టోర్నీకి తెరలేవనుంది. అయితే ఈ ఖండాంతర టోర్నమెంట్ ఆరంభానికి ముందు మొత్తం 8 జట్ల కెప్టెన్‌లు విలేకరుల సమావేశంలో పాల్గోన్నారు.ఈ సందర్భంగా పాకిస్తాన్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. స్టార్ ప్లేయర్లు బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్ జట్టులో లేకపోవడం తమకు ఎటువంటి నష్టం కలిగించదు సల్మాన్ చెప్పుకొచ్చాడు. కాగా గత కొంత కాలంగా బాబర్, రిజ్వాన్ పేలవ ప్రదర్శన కనబరుస్తుండడంతో ఆసియాకప్‌కు సెలక్టర్లు చేయలేదు. సెలక్టర్ల నిర్ణయాన్ని చాలా మంది తప్పు బట్టారు. కాగా ఇటీవల కాలంలో పాక్ ఈ ఇద్దరు దిగ్గజ క్రికెటర్లు లేకుండా ఓ మల్టీనేషనల్ టోర్నమెంట్‌లో పాల్గొంటుండడం ఇదే తొలిసారి "ప్రస్తుతం మా జట్టు చాలా బాగుంది. గత నాలుగు సిరీస్‌లలో మేము మూడింట మేము విజయం సాధించాము. అన్ని విభాగాల్లోనూ మేము మెరుగ్గా



రాణిస్తున్నాము. ఏదేమైనప్పటికి ఆసియాకప్ మాకు ఒక కఠిన సవాల్ వంటిది. ఎందుకంటే మా జట్టులో చాలా మంది ఆటగాళ్లు తొలిసారి ఒక ప్రధాన టోర్నమెంట్‌లో ఆడనున్నారు. ఈ సవాల్‌ను ఎదుర్కొనేందుకు మేము సిద్దంగా ఉన్నాము. టీ20 క్రికెట్‌లో ఏ జట్టు ఫేవరేట్ కాదు. తమదైన రోజున ప్రతీ జట్టు అద్భుతాలు చేస్తోంది. ఒకట్రెండు ఓవర్లలో మ్యాచ్ స్వరూపమే మారిపోతుంది. ఈ టోర్నీకి ముందు ముక్కోణపు సిరీస్‌ను మేము సన్నాహకంగా ఉపయోగించుకున్నాము. సిరీస్‌ను గెలిచినందుకు సంతోషంగా ఉన్నాము" అని సల్మాన్ పేర్కొన్నాడు. కాగా ఈ మల్టీనేషన్ టోర్నమెంట్‌కు ముందు పాక్ జట్టు యూఏఈ, అఫ్గానిస్తాన్‌లతో ట్రైసిరీస్‌లో తలపడింది. ఫైనల్లో అఫ్గానిస్తాన్‌ను చిత్తు చేసి పాక్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఇప్పుడు అదే జోరును ఆసియాకప్‌లోనూ కనబరిచాలని మెన్ ఈన్ గ్రీన్ భావిస్తుంది. ఈ ఖండాంత టోర్నీలో పాక్ జట్టు తమ తొలి మ్యాచ్‌లో సెప్టెంబర్ 12న ఒమన్‌తో తలపడనుంది. అనంతరం సెప్టెంబర్ 14న టీమిండియాతో అమీతుమీ తెల్చుకోనుంది.

**పాకిస్తాన్ జట్టు**

సల్మాన్ అలీ అఘా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, హరీస్ రౌఫ్, హసన్ అలీ, హసన్ నవాజ్, హుస్సేన్ తలాత్, ఖుష్దిల్ షా, మహ్మద్ హారీస్ (వికెట్-కీపర్), మహ్మద్ నవాజ్, మహ్మద్ వసీమ్ జూనియర్, సాహిబ్‌జాదా ఫర్హాన్, సయీమ్ అయూబ్, సల్మాన్ మీర్జా, షాహిన్ అఫ్రిది, సూఫియాన్ మొకిమ్

## స్పోర్ట్స్

# ఆసియాకప్‌లో ఫేవరేట్ ఎవరు? ఆ ప్రశ్నకు సూర్య, సల్మాన్ ఏం చెప్పారంటే



దుబాయ్: ఆసియాకప్ టోర్నీ నేటి నుంచి ప్రారంభం అవుతోంది. ఈ నేపథ్యంలో ఆరు జట్లకు చెందిన కెప్టెన్లతో మీడియా సమావేశం నిర్వహించారు. ఆ సమయంలో ఓ జర్నలిస్టు టోర్నమెంట్ ఫేవరేట్ ఎవరన్న ప్రశ్న వేశారు. ఆసియా కప్ టోర్నీ టైటిల్‌కు ఇండియా ఫేవరేట్‌గా ఉందన్న విషయం నిజమేనా అని ఆయన ప్రశ్న వేశారు. దానికి భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తో పాటు పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘా కూడా స్పందించారు. అయితే సూర్య తన సమాధానంతో అందర్నీ స్టన్ చేశాడు. కిస్నే బోలా.. మీకెవరు చెప్పారు.. నేనెప్పుడు వినలేదని అన్నాడు. నాలుగు రోజుల క్రితమే దుబాయ్‌కు చేరుకున్నామని, టోర్నీ గెలవాలన్న కాన్ఫిడెంట్‌తో ఉన్నామని, జట్టుకు మంచి గుర్తింపు వచ్చిందని, టోర్నీలో రాణించనున్నట్లు అతను చెప్పాడు. ఫేవరేట్స్ ఎవరన్న ప్రశ్నకు పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా కూడా స్పందించారు. టీ20 క్రికెట్‌లో ఏ జట్టు కూడా ఫేవరేట్‌గా ఉండదన్నారు. ఎందుకంటే ఆట విధానమే అలా ఉంటుందన్నారు. ఇది ఫాస్ట్ పేస్ గేమ్ అని, కొన్ని ఓవర్లలో మ్యాచ్ స్వరూపం మారిపోతుందని సల్మాన్ అన్నాడు. యూఏఈ, ఆఫ్ఘనిస్తాన్‌తో ఇటీవల జరిగిన ట్రై సిరీస్‌లో పాకిస్థాన్ విజేతగా నిలిచింది. ఆసియాకప్‌ను గెలవకుంటే, ట్రై సిరీస్ గెలిచి లాభం లేదని సల్మాన్ తెలిపాడు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.